# యోని స్వరూపము - నాడీభేదములు

స్త్రీయొక్క మర్మావయవమునకే యోని అనిపేరు. "యూతి శిశ్నేన ఇతి యోనిః" అనగా "శిశ్నముతో(పురుషాంగముతో)కూడు కొనునది" అని యోని శబ్దమునకు ఉత్పత్తి. కామభావము ఇక్కడ ఫలించుచుండుటచే దీనికి మదనమందిరము, మన్మధ గృహము మొదలగు పేర్లుకూడ యేర్పడ్డాయి.

స్త్రీయొక్క మదన మందిర ముఖద్వారమునందు ఒక సన్నని మెత్తని చర్మఖండము యేర్పడి ఉంటుంది. దీనికి మదనచ్ఛత్రము అని పేరు. ఛత్రము అనగా గొడుగు. మన్మధ గృహద్వారమును కప్పియుంచునదగుటచే దీనికి మదనచ్ఛత్రము అను పేరేర్పడెను.

ఈ మదనచ్ఛత్రమునందు స్త్రీయొక్క శరీరములో కామభావమును జ్వలింపజేసే ఇరువది నాలుగు నాడులు సంగమిస్తున్నాయి. ఇన్ని మదనాడులకు కూడలిగానై యున్నదగుటచే ఈమదనచ్ఛత్రము ఆభ్యంతరరతి యందు స్త్రీయొక్క తృప్తిలో ప్రధానస్థాన ఆక్రమిస్తుంది.

ఆభ్యంతర రతిని ఉపక్రమిస్తూ పురుషుడు మొదట ఈమదనచ్ఛత్రాన్ని తన చేతి వ్రేలితో కలచాలి. బాలను పదునారేండ్లలోపువయసు కలది కలియునపుడే మదనచ్ఛత్రమును చేతి వ్రేలితోడనే కలచవలసి ఉంటుంది. కాని ప్రౌఢ అయిన వనితా విషయమున చేతి వ్రేలినే ఉపయోగించవలెనన్న నియమం లేదు.

అచ్చట పురుషుడు తన పురుషాంగముతోడను లేదా తన చేతి వ్రేలితోడను కలచవచ్చును. ఇట్లు కలచుట వలన స్త్రీయోనియందలి నాడీ సముదాయ మంతయు వింతగా కదిలి ఆమెలో పారవశ్యము యేర్పడుతుంది.

ఆభ్యంతర రతివేళ స్త్రీయొక్క సర్వశరీరము పురుషునిచే ఆక్రమింపబడుతుంది, స్త్రీయొక్క తృప్తికి హేతువులైన నాడులు యోనియందేకాక శరీరమునందంతటను ఉన్నాయి. పురుషుడు వనిత యందు రతికి వలసిన ఉత్కంఠను పెంపొందించి ఆమెలో పారవశ్యమును జనింపజేయుటకు కేవలము మదనచ్ఛత్రమునే కాక ఇతరనాడులనుకూడ కలచవలసివుంటుంది, అయితే ఆనాడులు స్థానాలు తెలియవలెనుకదా!

స్త్రీయొక్క రెండు నేత్రములందు రెండునాడులున్నాయి. ముఖమందు (నుదుట) రెండునాడులున్నాయి. నోటియందొకనాడి ఉన్నది. కాలి బొటనవ్రేలి మొదటిభాగమునందొకనాడి ఉన్నవి.

పురుషుడు మదనచ్ఛత్రమును కలచువేళ ఈ నాడీ స్థానములయందు చుంబనాదులచే కదలిక కలిగించుట అవసరము. వనిత కాలిబొటనవ్రేలి మొదటనున్న నాడీస్థానమును పురుషుడు తనకాలి బొటనవ్రేలితో నొక్కుటవలన ఆనాడియందొక వింత కదలిక ఉదయిస్తుంది.

కొందరు రతిశాస్త్ర కోవిదులు ఈనాడులనేకాక వనితయొక్క తొడలను, చెవులను, ప్రక్కలను (పార్శ్వము) త్రికమును (వెన్నెముక తుదిభాగము) శిరస్సునుకూడ పురుషుడు తనచేతితో తాకుట అవసరమనియు, అట్లు తాకినగాని వనితలయందు అచ్ఛమైన పారవశ్య ఉదయించదనియు చెప్పుచున్నారు.

స్త్రీయొక్క యోనియందు ప్రధానములైన నాడులు ఆరు ఉన్నాయి. 1. సతీనాడి, 2. అసతీనాడి, 3. సుభగానాడి, 4 దుర్భగానాడి, 5. పుత్రీనాడి, 6. దుహిత్రిణీనాడి. అని వానిపేర్లు.

ఇందు సతీ - అసతీనాడులు స్త్రీయొక్క యోని పై చర్మమునందే ఉన్నాయి. సతీనాడి యోనికి ఎడమభాగముల అసతీనాడి కుడిభాగమున ఉంటాయి. "సుభగ, దుర్భగ" అనేనాడులు యోనియొక్క కొంత లోపలిభాగములో ఉన్నాయి. సుభగానాడి యోనిలో కుడివైపునవుంటుంది. ఇక పుత్రీ దుహిత్రిణీనాడులు యోనియొక్క మిక్కిలి లోపలిభాగంలో ఉంటాయి. పుత్రీనాడి యోనియొక్క మిక్కిలి లోపలిభాగంలో ఎడమవైపునవుంటే దుహిత్రీనాడి దానికి ఎదురుగా కుడివైపునవుంటుంది.

పురుషుడు తన పురుషాంగముతో ఈ నాడిస్థానములందు గాఢమైన స్పర్శ కలిగించాలి. సతీ అనే నాడీస్థానమునందు పురుషాంగ స్పర్శచే కులస్త్రీలు ఆనందిస్తారు. అసతీఅనేపేరుతో యోనియొక్క పైచర్మమున కుడిభాగమునందుండే నాడిని స్పృశించుట వలన వేశ్యలు, వ్యభిచారిణులు ఆనందిస్తారు. ఇది వ్యత్యస్తమైనపుడు అనగా కులస్త్రీయొక్క అసతీనాడికి. కులటయొక్క సతీనాడికి పురుషాంగముద్వారా ప్రేరణ కలిగినపుడు వారిలో రతికి సంబంధించిన ఉత్సాహము దీప్తము కాకపోవుటయేకాక వారాపురుషునియందు ద్వేషముకూడ వహిస్తారు.

స్త్రీ యోనియొక్క కొంత లోపలిభాగమునందు (ఎడమ - కుడిభాగములందు ఉండే సుభగా దుర్భగా నాడులలో పురుషుడు తనయొక్క అంగముచే సుభగానాడియందు మాత్రమే గాఢస్పర్శ కలిగించేవాడైనపుడు స్త్రీ మిక్కిలి తృప్తిని అనుభవించుటయే కాక, కాలంగడచేకొలది ఆమెశరీరం నునుపుదేరుతుంది. ఆమెశరీరంలో లావణ్యస్థానం ఏర్పరచుకొంటుంది, ఆమెయొక్క స్తనద్వయం

బలుస్తుంది. ఆమెలో యౌవనం స్థిరనివాసం ఏర్పరచుకొంటుంది. అందుచే పురుషుడు స్త్రీ యోనిలో వామభాగమున నెలకొనివుండే సుభగా నాడిని దృష్టియందుంచుకొని దానియందు గాఢస్పర్శ ఏర్పటవలెనన్న సంకల్పముతో తనఅంగముతో యోనిలోని వామభాగమును కలచాలి.

అట్లుకాక పురుషుడు స్త్రీ యోనిలో సుభగా నాడికిఎదురుగా కుడి వైపున ఉండే దుర్భగానాడియందు ప్రేరణ కలిగించుటవలన కాలంగడచేకొలది ఆమెలోని లావణ్యం అంతరిస్తుంది. ఆమె శరీరం కర్కశంగా ఎండిన కట్టెలా తయారవుతుంది. ఆమె దేహచ్ఛాయ కూడ నశిస్తుంది. అకాలంలోనే వార్ధకం ఆమె శరీరంలోకి తొంగిచూస్తుంది. అంతేకాక ఆమె ఎల్లప్పుడు ఏదో ఒక రోగముతో బాధపడేదవుతుంది. అందుచే పురుషుడు దుర్భగానాడియందెన్నడును ప్రేరణ కలిగింపరాదు,

ఇక యోనియొక్క అధస్తలమందున్న పుత్రీ దుహిత్రిణీ నాడులలో పుత్రీనాడి యోనియందు ఎడమభాగమున దుహిత్రిణీనాడి కుడి వైపున ఉన్నవని చెప్పబడెను కదా! ఈ పుత్రీనాడియందు పురుషుడు తన పురుషాంగముద్వారా ప్రేరణ కలిగించినపుడు స్త్రీ గర్భమును దరిస్తే పుత్రునే ప్రసవిస్తుంది. ఇక దుహిత్రిణీనాడి యందుపురుషాంగముద్వారా ప్రేరణ కలిగినపుడు స్త్రీ గర్భమును ధరిస్తే 'దుహిత' అనగా కూతురు జన్మిస్తుంది. ఈ కారణముచే తనకు పుత్రులు జన్మింపవలెనని కోరువాడు తనభార్యతో కలసినపుడు రతివేళ తన అంగముద్వారా ఆమెయొక్క యోనికి లోతట్టున ఎడమవైపున మాత్రమే గాఢస్పర్శ కలిగించాలి. అట్లుకాక తనకుపుత్రిక జన్మింపవలెనని కోరువాడు భార్య యొక్క యోనిలోకుడిభాగమున ప్రేరణ కలిగించవలసి ఉంటుంది.

పద్మశ్రీయొక్క అభిప్రాయానుసారము ఈ చెప్పబడిన ఆరు నాడులకును యోనియే స్థానమైయున్నది. కాని కొందరు దీనికి భిన్నముగా వేని స్థానములను పేర్కొనుచున్నారు. ఈ విషయమునుకూడ పద్మశ్రీ 'కొందరిట్లనుచున్నారని' తన గ్రంథమున మతాంతరమును పేర్కొనెను.

ఆ కొందరి అభిప్రాయము ననుసరించి సతీనాడికి స్త్రీయొక్క స్తనములును, అసతీనాడికి చంకలును, సుభగానాడికి పెదవులును, దుర్భగానాడికి వెన్నుపూస తుదిభాగమును, పుత్రీనాడికినోరును, దుహిత్రిణీనాడికి నితంబమును (పిరుదులు) స్థానములై ఉన్నాయి.

ఈ మతము ననుసరించి పురుషుడు సతీనాడీచోదనము చేయదలచినపుడు భార్యయొక్క స్తనములను మర్దింపవలెను. అసతీనాడిని ప్రేరేచదలచినపుడు చంకలయందు నఖక్షత మాచరింపవలెను. (ఇట్లు ఆచరించినపుడు కులస్త్రీలకు, కులటలకు అధికానందము కలుగుతుంది స్వాత్యస్తమైనపుడు వారియందా ఆనందము కొంత లోపించునేకాని నానా పురుషుని ద్వేషించుట జరుగదని– ఈ మతమువారి అభిప్రాయముగా గ్రహింపవలెను.) సుభగానాడీచోదనము చేయదలచినపుడు పెదవులను ముద్దుకొనవలెను. దుర్భగానాడిని ప్రేరేచదలచినపుడు వెన్నుపూస తుదిభాగమును చేతితో మర్దింపవలెను. జిహ్వా ప్రవేశముచే పుత్రీనాడిని, పిరుదులను మర్దించుటచే దుహిత్రిణీనాడిని ప్రేరేచవలసిఉంటుంది. ఇది మతాంతరము.

వనితయొక్క యోనిలో అధోభాగమునందున్న పుత్రీ దుహిత్రిణీ నాడులకు రెండింటికి పురుషుడు తన పురుషాంగముచే ఏకకాలమున ప్రేరణ కలిగించుట జరిగి ఆ సమయమునందే స్త్రీ గర్భమును ధరించే స్థితి ఏర్పడితే ఆమెకు నపుంసకుడు జన్మిస్తాడు.

అయితే లోకంలో అందరకును ఈ నాడీభేదం అవగతం అయినందువల్లనే పుత్రులు లేక పుత్రికలు జన్మించడం జరుగుతూ ఉన్నదా? అన్న శంక అసహజం కాదు, ఈ నాడీభేదం తెలియకపోయినా స్త్రీ పురుషులు సంగమవేళ ఈనాడులయందేదో ఒకదానికి మాత్రమే ప్రేరణ కలుగుట, గర్భధారణ జరుగుట, పుత్రుడో పుత్రికయో జన్మించుట జరుగుతూ ఉంటుంది. ఉభయనాడులకు ఒకే సమయంలో ప్రేరణ అనేది ఎప్పుడో, ఎక్కడనోకాని జరుగని కృత్యం. అట్టివి

జరిగినను ఆ సమయంలో స్త్రీయందు గర్భోత్పత్తికి అనుకూలమైన స్థితి ఏర్పడకపోవచ్చును. ఇట్టిది అరుదుగా ఏర్పడి లోకమునందు సహజంగానే నపుంసకుల జననం అరుదు కావడానికి కారణమై ఉంటుంది.

పైన చెప్పిన నాడీభేదమును గుర్తించి వర్తించే పురుషునకు పుత్రీ పుత్ర ప్రాప్తే కాక స్త్రీ కూడ వశవర్తిని అవుతుంది. ఆమె ఎంతగా వశవర్తిని అవుతుందంటే ఆమె ఎన్నడును పరపురుషుని వాంఛింపదు. ఈ నాడీభేదము నెరిగి తన్ను తృప్తిపరచిన భర్త కాలాంతరంలో శరీరములోని సత్తువ నశించి నపుంసక స్థితివంటి స్థితిని పొందినప్పటికి ఆమె హృదయము మాతనియందు మాత్రమే లగ్నమై అన్యపురుషుల యందు విరక్తమై ఉంటుంది. అందుచే ఈ నాడీ పరిజ్ఞానము సర్వులకు అవసరమై ఉన్నది.